

- అన్న ఫౌండేషన్ చైర్మన్ శరత్ చంద్ర చేతుల మీద అందజేత



## వర్షాలతో నష్టపోయిన
# రైతులకు ఆర్థికసాయం

**సదాశివపేట. నవంబర్ 23. (సిరి న్యూస్):** అధిక వర్షాలతో పత్తి పంట సాగు చేసి నష్టపోయిన రైతులకు(కౌలుదారు) సదాశివపేట పట్టణానికి చెందిన తడక మళ్ళ కార్తీక్ తన జన్మదినాన్ని పురస్కరించుకొని ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు. ఆదివారం పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో వెంకటపూర్ గ్రామానికి చెందిన పలువురి రైతులకు సన్మానించి,తోచిన ఆర్థిక సహాయాన్ని చేసి వారికి మనో ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ యువ నాయకుడు కోదూరు శరత్ చంద్ర హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక వర్షాలతో పత్తి పంట నష్టపోయి దిక్కు తోచని స్థితిలో ఉన్న రైతులను ప్రోత్సహించేందుకు,వారిలో మనో స్థైర్యాన్ని నింపేందుకు యువకుడు కార్తీక్ తీసుకున్న నిర్ణయం హర్షణీయమన్నారు.దివంగత తన తల్లి ఆశీస్సులతో ఈ కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడమనేది తన సంకల్పమని చెప్పారు. ఈ సందర్భంగా కార్తీక్ తీసుకున్న చొరవను ప్రశంసించారు.ఈ చొరవ సమాజంలో ఉన్న ఎంతో మందికి స్ఫూర్తిగా నిలుస్తోందన్నారు.కార్తీక్ సమాజానికి నిజమైన ప్రేరణ అని అభివర్ణించారు.రైతుల పట్ల తన కున్న ప్రేమను చాటుకున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో యూత్ నాయకులు భరత్, సందీప్, సంగమేశ్వర్, సాయి సందీప్, తదితరులు పాల్గొన్నారు..

# కూతురు మరణం తట్టుకోలేక తల్లి ఆత్మహత్య



**ఝరాసంగం నవంబర్ 23 సిరి న్యూస్):** తన కూతురు అనారోగ్యానికి గురై ఆకస్మికంగా మృతి చెందడంతో తీవ్ర మానసిక శోభకు గురైన ఓ తల్లి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని ఎల్గోయిలో చోటు చేసుకుంది.ఝరాసంగం ఎస్.ఐ క్రాంతి కుమార్ పాటిల్ ఆదివారం వెల్లడించిన కథనం ప్రకారం...ఎల్గోయి గ్రామానికి చెందిన బోయిని వెంకట్, లావణ్య దంపతుల కూతురు ఐసు (6) గత మూడు సంవత్సరాలుగా నిమోనియా వ్యాధి బారిన పడింది.స్థానికంగా ఉన్న వాటితో పాటు జహీరాబాద్ లోని పలు ఆసుపత్రిలో ఆ చిన్నారికి చికిత్సలు చేయించిన వ్యాధి నయం కాలేదు.దీంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని నీలోఫర్ ఆస్పత్రికి తరలించి చికిత్సలు చేయించారు.అయినా ఆరోగ్య పరిస్థితి మెరుగు పడక అక్కడి ఆసుపత్రిలోనే మృతి చెందగా ఆ చిన్నారి శవాన్ని స్వగ్రామం ఎల్గోయికి తీసుకువచ్చి శనివారం సాయంత్రం అంత్యక్రియలు నిర్వహించారు.తన కూతురి మరణాన్ని జీర్ణించుకోలేక తీవ్ర మానసికక్షోభకు గురైన తల్లి లావణ్య రాత్రి ఇంట్లోనే ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. తల్లి, కూతురు కొన్ని గంటల వ్యవధిలోనే మృతి చెందడంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. మృత్యురాలు భర్త బోయిని వెంకట్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు శవాన్ని జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించిన మీదట కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ పేర్కొన్నారు.

# అందోల్ కీ పిన్కోడ్ ఏది

- అందోల్ అసలైన పిన్కోడ్ 502273
- 502270 పిన్కోడు ఎక్కడిది
- ఆందోల్ పైన ఉన్న గ్రామాలు ఇబ్బంది పడుతున్నాయి
- అందోల్ పిన్కోడ్ చేంజ్ అయిన పట్టించుకోని అందోల్ రాజకీయ నాయకులు




**అందోల్ నవంబర్ 23 (సిరిన్యూస్):** అందోల్ జోగిపేట మున్సిపాలిటీ కానీ అందోల్ పిన్కోడ్ వేరే జోగిపేట్ పిన్కోడ్ వేరే, అయినప్పటికీ అందోల్ గ్రామంలో ఉన్న మహిళ పాలిటెక్నిక్ కాలేజ్ సూచిక బోర్డు చూస్తే జోగిపేట పిన్కోడు తెలియపరుస్తుంది. నర్సింగ్ కాలేజ్ సూచిక బోర్డు చూస్తే జోగిపేట్ పిన్కోడ్ కనిపిస్తుంది. అందోల్ లో ఉన్న ఈ విద్యాలయాలకు అందోల్ పిన్కోడు రాయకుండా జోగుపేట పిన్కోడు బోర్డు మీద కనిపిస్తుంది. అంటే ఇక్కడ అధికారులు ఇక్కడ రాజకీయ నాయకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. అందోల్ రాజకీయ నాయకులు దుస్థితి ఎటు పోతుంది అనేది ఈ సూచిక బోర్డు తెలియపరుస్తుంది. అందోల్ రాజకీయ నాయకులు పెద్దపెద్ద కాంట్రాక్టర్లకు అమ్ముడుపోతున్నారు కానీ ఒక సూచిక బోర్డు సరిచేయని పరిస్థితి ఇంత దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని ఈ సూచిక బోర్డు చూస్తే తెలుస్తుంది.

## భగవాన్ సత్యసాయి బాబా
# శతజయంతి ఉత్సవాలు

- పాల్గొన్న మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్



**అమీన్‌పూర్, నవంబర్ 23, (సిరిన్యూస్):** రామచంద్రపురం మండలం బిహెచ్ఈఎల్ టౌన్ షిప్ లోని సత్యసాయిబాబా దేవాలయాన్ని అమీన్ పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ మనిషి రూపంలో దేవుడిని చూసిన మహోన్నత గొప్ప వ్యక్తి సత్య సాయి బాబా అని ఆయన అన్నారు. పేద ప్రజల బాగోగుల కోసం ప్రభుత్వాలు చేయలేని ఎన్నో పనులను ఆయన చేసి చూపాడు అని, మానవసేవే మాధవసేవ అనే నినాదంతో నిరంతరం పనిచేసిన మహోన్నత వ్యక్తి సత్య సాయి బాబా అని వారి బాటలో మనందరం ముందుకు నడవాలని ఆయన అన్నారు. ఆయనతోపాటు నాయకులు జ్ఞానేశ్వర్ ఆలయ సభ్యులు పాల్గొన్నారు.



## భగవాన్ సత్యసాయి బాబా
# శతజయంతి ఉత్సవాలు





**అమీన్ పూర్, నవంబర్ 23, (సిరి న్యూస్) :** భగవాన్ శ్రీ శ్రీ శ్రీ సత్యసాయి బాబా వారి శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని బి హెచ్ ఇ ఎల్ టౌన్‌షిప్ లో శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి హాజరు అయ్యి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లవ్ ఆల్, సర్వ్ ఆల్, అనే నినాదంతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టిన మహోన్నత వ్యక్తి శ్రీ సత్య సాయి బాబా అని ఆయన చేసిన సేవలు ఎప్పుడు మర్చిపోలేనివని వారిని స్మరించుకోవడం మన కర్తవ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్ కన్వీనర్ రామ్‌గోపాల్, సత్యవతి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.